



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 05 జూన్ 2026 | పేజీలు : 04


# కూటమి పాలనలో సంక్షేమ పథకాలకు చంద్రగ్రహణం

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత విమర్శ - అంబేద్కర్ విగ్రహం ఎదుట చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ల దగ్ధం




అంబేద్కర్ విగ్రహం ఎదుట పార్టీ నేతలతో కలిసి నిరసనలో పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి , టిడిపి వెన్నుపోటు పోస్టర్లను దగ్ధం చేస్తున్న అనంత

**అనంతపురం సిటీ, జూన్ 4 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సంక్షేమ పథకాలకు చంద్రగ్రహణం మొదలైందని, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. కూటమి పాలనకు రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమాన్ని నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పార్టీ నేతలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో వైసిపికి రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో హామీలను విస్మరించి ప్రజలకు వెన్నుపోటు గుచ్చారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విఫలమయ్యారని విమర్శించారు. రెండేళ్లుగా రాష్ట్రంలో వెన్నుపోటు పాలన కొనసాగుతోందని మండి పడ్డారు. యువతకు ఉద్యోగాలు లేవని ఉద్యోగం ఇవ్వకుంటే రూ.3వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్న హామీని అమలు చేయలేదన్నారు. అదే విధంగా ఆడబిడ్డ నిధి కింద రూ.1500 ఇస్తామని చెప్పి వాటిని అందించకుండా వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. మహిళలకు, రైతులకు సున్నా వడ్డీ అందించకుండా వారిని మోసం చేశారని విమర్శించారు. ఫీజు రీయెంబర్స్‌మెంట్ బకాయిలు రూ.4వేల కోట్లు ఉన్నాయని వాటిని చెల్లించకపోవడంతో సర్టిఫికెట్లను కళాశాలల యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి పాలనలో చేసింది ఏమీ లేక చెప్పుకునేకి ఏమీ లేక డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని మండి పడ్డారు. చంద్రబాబునాయుడు చేసింది ఏమీ లేకపోవడంతో ఫ్రస్టేషన్‌తో హామీలపై ప్రశ్నిస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై గొడ్డలి పార్టీ అంటూ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. కూటమి పాలనలో చెప్పుకునేందుకు ఏదైనా ఉంది అంటే దౌర్జన్యాలు, అక్రమాలు, భూ కబ్జాలు, అప్పుల మోత, పథకాల కోత మాత్రమే నని ఆయన ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్ఆర్ సిపి ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్లను పార్టీ నేతలతో కలిసి ఆయన దగ్ధం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసిపి ముఖ్య నేతలు పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

## ఆస్తుల భద్రత కోసమే పట్టాదారు పాసు పుస్తకం

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**కొత్తచెరువు, జూన్ 4 ప్రభాతవార్త**

రైతుల ఆస్తుల పరిరక్షణ, భూ హక్కుల భద్రత కోసమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలంలోని తిరుమలదేవరపల్లిలో సుమారు 320 మంది రైతులకు , ఇరగంపల్లి లో సుమారు 142 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాసరెడ్డితో కలిసి రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాసుపుస్తకాలపై ప్రభుత్వ గుర్తింపుకు బదులుగా అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫోటోను ముద్రించడం ద్వారా భూముల విషయంలో అనేక అనుమానాలకు తావిచ్చారని విమర్శించారు. రైతుల పోటో బదులుగా జగన్ రెడ్డి ఫోటో ఎందుకు ముందరించారని కేవలం భూ దోపిడీ కోసమే అని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చి రైతుల భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి కోట్లు డబ్బులు కాజెసే ప్రయత్నానికి గత వైసిపి ప్రభుత్వ పెద్దలు భారీ స్కెచ్ ఇస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు రైతుల ఆస్తుల రక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు.. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వ రాజముద్ర కలిగిన రైతు ఫోటోతో పుస్తకాలను అందజేస్తుందని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సువర్ణ రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ, వారి పిల్లలకు తల్లికి వందనం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు కన్వీనర్ రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ , రైతు సంఘం అధ్యక్షులు పివి రమేష్ మాజీ సర్పంచ్ శివప్రసాద్ , మండల ,ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు ,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



హాజరైన బ్యాంకర్లు, కమిటీ సభ్యులు

**శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 04, ప్రభాతవార్త ప్రతినిధి**

బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. 20252026 వార్షికసంవత్సరానికి సంబంధించిన నాల్గవ త్రైమాసిక జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ, సమావేశం గురువారం కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని బ్యాంకింగ్ ప్రగతి, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ జిల్లాకు సంబంధించిన బ్యాంకింగ్ వివరాలను వెల్లడిస్తూ, ప్రస్తుతం మన జిల్లాలోని అన్ని బ్యాంకులలో కలిపి మొత్తం రూ. 12,051 కోట్ల డిపాజిట్లు మరియు రూ. 22,009 కోట్ల రుణాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్, పి ఏం ఎఫ్ ఎం ఈ పథకాలను క్షేత్రస్థాయిలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు అధిక సంఖ్యలో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వం ప్రతి మహిళను ఖిలక్షాధికారిఖిగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మహత్తర ఆశయాన్ని విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు తమవంతు పాత్రను క్రియాశీలకంగా పోషించాలని, మహిళల ఆర్థిక ఎదుగుదలకు అవసరమైన లోన్లను త్వరితగతిన మంజూరు చేయాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఫణీంద్రకుమార్, కెనరా బ్యాంక్, ఎస్‌బిఐ, యుబిఐ, ఏపిజిబి , తదితర బ్యాంక్ ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో తహశీల్దార్ల బదిలీలు

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 4 , ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీ సత్య సాయి జిల్లాలో వివిధ మండలాలకు తాసిల్దారులను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అధికార వర్గాలు తెలియజేసిన మేరకు బదిలీల వివరాలు ఎలా ఉన్నాయి, ఆర్. బాలాంజనేయులు బుక్కపట్నం, వెల్గా రెడ్డి శేఖర్ కదిరి, కె.ఎస్. మారుతి ప్రకాష్ ఆమడ గూరు, చీలెం మనోజ్ కుమార్ కనగానిపల్లి, కె. త్రిభువన్ రెడ్డి పుట్టపర్తి, పూజారి ముకుంద మడకశిర, వి. మహేశ్వర రెడ్డి ముదిగుబ్బ, టి. శ్రీనివాస రెడ్డి ఓ.డి. చెరువు, డి.బి. హరి కుమార్ అగలి, కొండాపురం ప్రదీప్ రామగిరి, ఎస్. దేవరాజు ధర్మవరం, కె. మధు నాయక్ గోరంట్ల, టి. రెడ్డి లక్ష్మి తాడిమర్రి, ఎస్.ఆర్. సంహిత కొత్తచెరువు, బండి సురేంద్రనాథ్ తనకల్లు, కె. నరసింహులు సూపరింటెండెంట్, మెజిస్టీరియల్ సెక్షన్ (కలెక్టరేట్, పి.జి.ఆర్.ఎస్. సెక్షన్), బి. హనుమంతు అమరాపురం.. జె. లక్ష్మమ్మ నంబుల పూలకుంట, ఎ.పి. లక్ష్మీనారాయణ చిలమత్తూరు, బి. నారాయణ రెడ్డి గాండ్లపెంట మండలాలకు బదిలీ చేసినట్లు తెలియజేశారు.

# ఎవరిది వెన్నుపోటో.. ప్రజలకు తెలుసు

## ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అనంతపురం క్రైమ్ జూన్ 4 ప్రభాతవార్త**

ఎవరిది వెన్నుపోటో, ఎవరిది గొడ్డలి పోటో ప్రజలకు బాగా తెలుసునని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ గురువారం చేపట్టిన నిరసన కార్యక్రమాలపై ఆయన స్పందించారు. అర్బన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలన విముక్తికి రెండేళ్లన్నారు. వెన్నుపోటుకు కాదని, ప్రజా విముక్తికి ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో బాధపడని, ఇబ్బంది పడని వారంటూ ఎవరూ ఉండరన్నారు. చివరకు జగన్మోహన్ రెడ్డి సొంత ఇంట్లోనే వెన్నుపోట్లు, గొడ్డలి పోట్లు చూశామన్నారు. తన తల్లి, చెల్లికి వెన్నుపోటు పొడిచారని.. బాబాయ్ కి ఏకంగా గొడ్డలి పోటు అంటే ఎంటో చూపించారన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టి ఓటు రూపంలో బుద్ధి చెప్పారన్నారు. ప్రస్తుతం వైసీపీ చేస్తున్న నిరసనలు ప్రజల తీర్పును అవమానించే విధంగా ఉన్నాయన్నారు. పరదాల చాటున పాలన చేసిన రోజులను ప్రజలు మరిచిపోలేదని చెప్పుకొచ్చారు. రైతులు, యువత, మహిళలను వైసీపీ మోసం చేసిందని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. కక్ష పూరిత రాజకీయాలతో.. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా చేశారన్నారు. అందుకే పరిశ్రమలు పెట్టాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి ఇప్పటికే 24లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. పుట్టపర్తి వంటి ప్రాంతానికి యుద్ధవిమానాలు తయారు చేసే పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై వైకాపా నిరసన గళం




తాడిపత్రిలో ప్రతులను ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి , తాడిపత్రిలో తెదేపా హామీ ప్రతులను దగ్ధం చేస్తున్న వైకాపా నాయకులు




యాడికిలో ర్యాలీలో పాల్గొన్న వైకాపా నాయకులు , పెద్దవడుగూరులో ప్రతులను కాల్చేస్తున్న వైకాపా నాయకులు

**తాడిపత్రి, జూన్4, ప్రభాతవార్త:**

అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా తెదేపా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా వైకాపా అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం వైకాపా శ్రేణులు నిరసన గళం విప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఉటంకిస్తూ ముద్రించిన ప్రతులను చేతబూని వైకాపా నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు. తాడిపత్రిలో వెన్నుపోటుకు రెండేళ్లు అనే నినాదాలతో కరపత్రాలు ప్రదర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన తన స్వగృహం వద్ద తెదేపా ప్రభుత్వ వైఫల్యాల గురించి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు అమలు చేయలేని హామీలిచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, రెండేళ్లు పూర్తయినా కొత్త పింఛన్లు కాని, ఆడబిడ్డ నిధి కాని, నిరుద్యోగ భృతి కాని, అర్హులందరికీ తల్లికి వందనం గాని అందచేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తాడిపత్రి పట్టణంతో పాటు యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండల కేంద్రాల్లో వైకాపా నాయకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలీల్లో పాల్గొన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టో ప్రతులను, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు చేసిన బాండ్లను దహనం చేశారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చేసిన హామీల అమలులో ప్రజలను పూర్తిగా వంచించారని విమర్శలు వినిపించారు. తాడిపత్రిలో ఆ పార్టీ కార్యాలయం నుంచి సీబీ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై తెదేపా మేనిఫెస్టో ప్రతులను వైకాపా నాయకులు దహనం చేశారు. యాడికిలో వైకాపా కార్యాలయం నుంచి బస్టాండులోని గాంధీ విగ్రహం వరకు నిరసన నినాదాలతో ర్యాలీ నిర్వహించిన నాయకులు గాంధీ విగ్రహం ఎదుట హామీ ప్రతులను దగ్ధం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. పెద్దవడుగూరులో ఆ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయం నుంచి రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి నివాళులు అర్పించిన అనంతరం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ వ్యతిరేక నినాదాలు చేశారు. తెదేపా హామీ ప్రతులను బూడిద చేశారు. వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తయిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో తాడిపత్రి వైకాపా నాయకులు కంచం రామ్మోహన్‌రెడ్డి, రాబర్ట్, కేశవరెడ్డి, రాఘవేంద్ర ప్రసాద్, పేరం ప్రతాప్‌రెడ్డి, నాగూర్ షరీఫ్, వసంతం మౌళీశ్వరి, రేవతి, సునిల్, నరసింహారెడ్డి, యాడికి మండల వైకాపా కన్వీనరు సంజీవరాయుడు, నాయకులు బాలా రమేష్‌బాబు, వెన్నపూస వెంకట్రామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, రాగుల వెంకట్రామిరెడ్డి, నాగరాజు యాదవ్, కొట్టె వెంకట్రామిరెడ్డి, శశిభూషణ్‌రెడ్డి, ఔకు రాజు, తిరుపతి, బాల గంగయ్య, దేవనాథరెడ్డి, మోపిరెడ్డి, నిట్టూరు జయకృష్ణ, తెల్లాకుల శివప్రసాద్, రామినేని రామ్మోహన్, గుడిపాడు వెంకట్రామిరెడ్డి, రంగస్వామి రాయల్, చిక్కేపల్లి అశోక్, కుందనకోట వెంకట్రామిరెడ్డి, సంజీవరెడ్డి, వెన్నపూస కేశవరెడ్డి, సాంబశివుడు, రసూల్, జిలాన్, ఉపేంద్ర గౌడ్, ఉలవల మధు, ప్రసాద్ యాదవ్, వడ్డె మల్లికార్జున,పిన్నేపల్లి మురళి, పెద్దవడుగూరు నాయకులు శరభారెడ్డి, చిదంబరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, భాస్కరరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆగిపోయిన గృహాల నిర్మాణం పూర్తికు సెప్టెంబర్ వరకే గడువు

4 లో....

02ATP27.qxd:02ATP27.qxd 05/06/26 10:50 PM Page 1



# తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి అందరూ సహకరించాలి

**కంబదూరు బిజెపి నాయకులతో సమావేశమైన ముప్పూరి దేవరాజు**



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజు

**కంబదూరు, జూన్ 4, ప్రభాతవార్త**

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని కళ్యాణదుర్గం అసెంబ్లీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఇన్‌చార్జి, బీఎల్ఏ2 ముప్పూరి దేవరాజ్ పిలుపునిచ్చారు. గురువారం కంబదూరు మండలంలోని పురాతన కమల మల్లేశ్వరస్వామి ఆలయాన్ని బీజేపీ నాయకులు దర్శించుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడు కే. రాము ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ముప్పూరి దేవరాజ్ మాట్లాడారు. ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు, దాని ప్రాధాన్యత, అవసరం గురించి ప్రజలకు వివరించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, బూత్ లెవల్ అధికారులతో బి ఎల్ ఓ లు సమన్వయంతో పనిచేసి సరైన వివరాలు అందించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలబండ్ల ఆంజనేయులు, కంబదూరు బిజేపీ మండల అధ్యక్షుడు కావేటి రాము, ఉపాధ్యక్షుడు ఈ. మారెన్న, గుళ్యం మనోజ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గంగాధర్, కామన్న, తిమ్మారెడ్డి, తిమ్మప్ప, ఆదినారాయణతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీని, అరటి పంటల రైతులకు శిక్షణ కార్యక్రమం



**బెలుగుప్ప జూన్ 4 ప్రభాతవార్త**



మండలంలోని రామసాగరం గ్రామంలో చీని, అరటి పంటలలో జూన్ నెలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సమగ్ర సస్య రక్షణ చీడపీడల నిర్వహణ , పోషక నిర్వహణ పద్ధతుల గురించి గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్‌యుగంధర్ , ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం మాట్లాడుతూ చీని తోటల్లో నీరు నిలవకుండా సరైనకాలువలు ఏర్పాటుచేసి ఎండిపోయిన రోగగ్రస్త కొమ్మలను తొలగించాలి కొత్త చిగుళ్లను తరచుగా పరిశీలించి సిట్రస్సిల్లా, లీఫ్ మైనర్ బ్లాక్ ఫ్లై వంటి చీడపీడలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మొక్కల చుట్టూ కలుపు మొక్కలను తొలగించి తోట పరిశుభ్రంగా ఉంచాలి, నేల పరీక్ష ఆధారంగా ఎరువులు మరియు సూక్ష్మపోషకాలను పంటకు అందించాలని తెలిపారు. అనంతరం అరటి పంట గురించి మాట్లాడుతూ అరటి మొక్కల చుట్టూ మట్టిని ఎగదోయడం ద్వారా మొక్కలు పడిపోకుండా జాగ్రత్త పడాలి. వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి అవసరంలేని పక్క చిగుళ్ళను తొలగించే ఆరోగ్యకరమైన మొక్కలను మాత్రమే ఉంచాలి. సిగటోక ఆకు మచ్చ వ్యాధి, పనామా విల్ట్ లక్షణాలను గమనించి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి, సూడోస్టమ్ వీవిల్, రైజోమ్ వీవిల్ వంటి చీడపీడలఉధృతిని పర్యవేక్షించాలి, అలాగే గాలులుఎక్కువగా వీచే ప్రాంతాల్లో మొక్కలకుఆధారాలుగా (ప్రాఫింగ్ )ఏర్పాటుచేయాలని రైతులకు సూచించడం జరిగింది. సమగ్ర చీడపీడల నిర్వహణ కొరకు పసుపుకి ట్రాప్స్, ఫెర్మోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలి తోటలో పరిశుభ్రత పాటించి కలుపు మొక్కలను ముందుగా తొలగించాలి. పైన చెప్పిన విధంగా జాగ్రత్తలు పాటిస్తే మనం పంటను సమర్ధవంతంగా కాపాడుకోవచ్చని రైతులకు తెలిపారు. అనంతరం కృష్ణ తేజ , ఉద్యాన అధికారి కళ్యాణ్ దుర్గం, వారు మాట్లాడుతూ 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యాన శాఖ అమలు చేయు పథకాలు వాటి రాయితీలను (4050 ) రైతులకు వివరించారు ముఖ్యంగా ఎస్సీ/ ఎస్టీకి మొదట ప్రాధాన్యత ఉంటుందని కావాల్సిన వారు పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# పేదరికం విద్యకు అడ్డుకారాదు

**- విద్యార్థి కలలకు భరోసాగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్**

**- బీద విద్యార్థి ఉన్నత విద్యకు రూ.25 వేల ఆర్థిక సాయం**

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త**

విద్య అనేది ప్రతి మనిషి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం. అయితే పేదరికం కారణంగా ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు నేటికీ కనిపిస్తూనే ఉన్నాయి. అలాంటి సమయంలో సమాజంలోని దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి విద్యార్థులకు చేయూతనిస్తే వారి జీవితాల్లో వెలుగులు నింపినట్లే అవుతుంది. శెట్టూరు మండలం చింతర్లపల్లి గ్రామానికి చెందిన చిన్న లింగప్ప, లక్ష్మీదేవి దంపతులు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వారి కుమారుడు సి. రాజు అనంతపురంలోని ఆర్.ఆర్.కళాశాలలో బీఎస్సీ (ఎంఎల్టీ) చదువుతున్నాడు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కళాశాలఫీజులు చెల్లించలేకపోవడంతో అతని విద్యాభ్యాసం అర్థాంతరంగా నిలిచిపోయింది. చదువుకొనసాగించాలనే తపన ఉన్నప్పటికీ ఆర్థికపరిస్థితులు అడ్డంకిగామారాయి. ఈవిషయాన్ని తెలుసుకున్న ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ బద్దేనాయక్ మానవతాదృక్పథంతో స్పందించారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో విద్యార్థి పరిస్థితిని పరిశీలించి, కళాశాల ఫీజుల కోసం రూ.25 వేల చెక్కును కళాశాల పేరు మీద అందజేశారు. ఈ సహాయంతో రాజు తిరిగి తనఉన్నతవిద్యను కొనసాగించేఅవకాశం పొందాడు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ, "పేదరికం ఏ విద్యార్థి భవిష్యత్తును అడ్డుకోకూడదు. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి విద్యార్థికి సమాజం అండగానిలవాలి. విద్యకుచేసేసహాయం ఒకవ్యక్తికే కాదు, మొత్తం సమాజ భవిష్యత్తుకు పెట్టుబడిగా మారుతుంది" అని అన్నారు. విద్యార్థి కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సహాయం చేయడానికి మరింత మంది దాతలు ముందుకు రావాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్, గౌరవ అధ్యక్షులు అబ్దుల్ వాహబ్, గౌరవ సలహాదారులు అశోక్ కుమార్, కోశాధికారి తిప్పేస్వామి, సభ్యులు ఆది ఆంధ్ర తిప్పేస్వామి, మహేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు. విద్యకు అందించే ప్రతి చేయూత ఒక విద్యార్థి భవిష్యత్తును మాత్రమే కాదు, సమాజ పురోగతిని కూడా నిర్మిస్తుంది

## కుటుంబకలహాలతో వివాహిత ఆత్మహత్య...!

**ధర్మవరం, జూన్ 4, ప్రభాతవార్త**

కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి జరిగింది. వన్ టౌన్ పోలీసులు, స్థానికులు తెలిపినవివరాల మేరకు....పట్టణంలోని చిన్నూరుకు చెందిన శ్రీనివాసులు పుష్ప(33) గతంలో అనంతపురం నారాయణ కాలేజ్ లో అధ్యాపకురాలిగా పనిచేస్తుండేది. అయితే కుటుంబంలో సమస్యలతో వేరు కాపురం పెట్టాలని అత్తమామలతో భర్త శ్రీనివాసులతో గొడవ పడుతుండేదని క్షణికావేశంతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని. గమనించిన కుటుంబసభ్యులు ఉరి నుంచి ఆమెను కిందకు దించారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందింది. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు సంఘటనస్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలికి ఒక కుమారుడు. ఒక కుమార్తె ఉన్నారు. భర్త బేల్దారి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బార్య మృతిచెందడంతో భర్త శ్రీనివాసులు స్పృహ కోల్పోడంతో అక్కడే ప్రభుత్వాస్పత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షలునిర్వహించారు.

# టిడిపి రెండేళ్ల పాలనపై భగ్గుమన్న వైసిపి

**వైసిపీ మండల కన్వీనర్ ఎమ్మెస్ హనుమంత రాయుడు ఆధ్వర్యంలో భారీ నిరసన**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

**శెట్టూరు, జూన్ 04 ప్రభాతవార్త**



టిడిపి ఎన్నికల హామీల ప్రతులను దగ్ధం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలుగు దేశం ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్సీపీ నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శించారు. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మండల కేంద్రంలో గురువారం "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో భారీనిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద జరిగిన ఈకార్యక్రమానికి వైఎస్సార్సీపీకళ్యాణదుర్గం నియోజక వర్గ సమన్వయకర్త, మాజీ తలారి రంగయ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా "సూపర్ సిక్స్" పథకాల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో ప్రతిని, సూపర్ సిక్స్ బాండ్లను నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ జగన్ అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతమైంది.

# తీటకల్లు గ్రామంలో ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం

**బ్రహ్మసముద్రం జూన్ 4 ప్రభాతవార్త**



కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతున్న తహసిల్దార్

మండల పరిధిలోని తీటకల్లు గ్రామంలో తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో ఒకనెల ఒక గ్రామ అనుకార్యక్రమం నిర్వహించ బడింది ఇందులో భాగంగా గ్రామసమస్యదలి భూసమస్యలను పరిష్కరించడం లోభాగంగా రెవిన్యూ సదస్సులు ఒకనెలలోనే నాలుగుసదస్సులు నిర్వహించి గ్రామం లోనే భూ సమస్యలు పరిష్కరించభడుతుందని కావున రైతులు తమయొక్క భూస మస్యలు మాదృష్టికి తేవాలని తహసిల్దార్ సుమతి రైతులకు తెలియ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సుమతి. ఆర్ ఐ నాగిరెడ్డి. వి ఆర్ ఓ లక్ష్మన్న. సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలి : సిఐటియు నాగమణి



ఎంఈఓకి వినతి పత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

**కనేకల్లు జూలై 04 ప్రభాతవార్త**

స్మార్ట్ కిచెన్ ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి అన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఆర్.భవాని శంకర్‌కీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, సీఐటీయూ నాయకులు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగమణి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాము మాట్లాడుతూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రభుత్వ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లోనే వంట చేసి విద్యార్థులకు వేడి వేడి భోజనం అందించడం ద్వారా నాణ్యమైన, పోషకాహారం అందుతుందని, స్మార్ట్ కిచెన్ విధానం వల్ల ఆహార నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జీలను రూ.20 పెంచాలని, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. స్మార్ట్ కిచెన్ ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలి, ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జీలను రూ.20 పెంచాలి, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలి, ప్రతి నెల 5వ తేదీలోగా బిల్లులు, వేతనాలు చెల్లించాలి, వంటగదులు, మంచినీటి సౌకర్యాలు, నిల్వగదులు తదితర కనీసమౌలికసదుపాయాలు కల్పించాలి, డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం మండల నాయకులు రామాంజనేయులు, ఓసూరమ్మ, కార్మికులుభాగ్యమ్మ, అనుమక్క, స్వామి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పట్ట పగలే మూడు తులాల బంగారం చోరీ

**డి.హిరెహాళ్ జూన్ 4 ప్రభాతవార్త**



పరిశోధన చేస్తున్న క్లూస్ టీం బృందం

పట్టపగులే రైతు ఇంట్లో మూడు తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్.ఐ. అందించిన వివరాల మేరకు గురువారం డి.హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామంలో రైతు కురుబ గంగాధర ఇంట్లో ఉదయం వేళ చోరీకి పాల్పడినట్లు ఆయన చెప్పారు. బాధిత రైతు భార్య, కూతురుతో కలిసి ఉదయం పొలం పనులకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి చేరుకున్నారని ఎస్.ఐ.తెలిపారు. ఇంటి తాళాలు పగలగొట్టబడి ఉండడం గమనించి ఇంటిలోని బీరువాను పరిశీలించగా మూడు తులాల బంగారం చోరీకి గురైనట్టు గమనించారని ఆయన చెప్పారు. బాధితులు అందించిన సమాచారం మేరకు క్లూస్ టీం సహాయంతో చోరీ జరిగిన ప్రాంతంలో పరిశోధన చేయడం జరిగిందని ఎస్.ఐ. తెలిపారు.

# పెద్ది విడుదల సంబరాలు



కేక్ కటింగ్ చేస్తున్న చక్రవర్తి

**హిందూపురం జూన్ 4 ప్రభాతవార్త**

రామ్ చరణ్ హీరోగా పెద్ది సినిమా గురువారం విడుదలైన సందర్భంగా జనసేన పార్టీ హిందూపురం మండల అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. సినిమా రిలీజ్ అయిన ఎస్.వి. సినీ మాక్స్ థియేటర్ ఆవరణలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా కేక్ కట్ చేసి చిరు ఫాన్స్, పవన్ ఫాన్స్ అందరికీ అందించారు. ఈ సందర్భంగా చక్రి మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమ చరిత్రలో పెద్ద సినిమా సరికొత్త రికార్డులు సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ అభిమానులు నాగరాజు, కిషోర్, శివ, శంకర, వెంకటేషులు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యురాలికి రెండు రాష్ట్రస్థాయి బంగారు పతకాలు

**లేపాక్షి, జూన్ 4 ప్రభాతవార్త**



వైద్యురాలిని సన్మానిస్తున్న సిబ్బంది

లేపాక్షి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కుమ్మిత సాహితి రాష్ట్రస్థాయిలో అరుదైన రెండు బంగారు పతకాలు సాధించారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవంలో ఆమె రెండు ప్రతిష్టాత్మక బంగారు పతకాలను అందుకున్నారు. విజయవాడలోని డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో కాయచికిత్స విభాగంలో ఎండిలో రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆమెను "గంగా గోవింద నిలంగేకర్ గోల్డ్ మెడల్" వరించింది. దీంతో పాటు అదే కాయచికిత్స విభాగంలో అత్యధిక మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినందుకు "డాక్టర్ చెరుకుపల్లి దినకర్ మెమోరియల్ గోల్డ్ మెడల్"ను కూడా ఆమె కైవసం చేసుకున్నారు. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో గత మంగళవారం నిర్వహించిన స్నాతకోత్సవంలో రెండు బంగారు పతకాలను అందుకున్నారు. లేపాక్షి ఆయుర్వేద ఆసుపత్రిలో గురువారం పిహెచ్‌సి వైద్యాధికారి వెంకటచిరంజీవి, వైద్య సిబ్బంది ఇరగంరెడ్డి, సువర్ణ, శ్రీలత, వెంకటేష్, యోగా శిక్షకులు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, సుబ్రహ్మణ్యం, గంగప్ప తదితరులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సహచరులు మాట్లాడుతూ డాక్టర్ సాహితి ప్రతిభ లేపాక్షి ప్రభుత్వాసుపత్రికి ఎంతో గర్వకారణమని, ఆమె సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందుతాయని కొనియాడారు.

# చిలమత్తూరులో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వేణురెడ్డి, వైకాపా నాయకులు

**-చిలమత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త**

చిలమత్తూరు మండల కేంద్రంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఎదుట వైకాపా మండల కన్వీనర్ ఎస్.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ వైసిపి ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి పాల్గొని టిడిపి ఎన్నికల సమయంలో ఇచ్చిన మ్యానిఫెస్టో పత్రాలను దహనం చేసి కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల వైకాపా నేతలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లాల అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎర్రయ్యగారిపల్లిలో అంగన్‌వాడి పిలుస్తోంది ప్రోగ్రాం

**-సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు**



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

**గోరంట్ల, జూన్ 4 ప్రభాతవార్త**

సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఒ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి జూన్ 20వ తేదీ వరకు అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూపర్‌వైజర్ మంజుల తెలిపారు. ఇందులో భాగంగా గురువారం గోరంట్ల మండలం బుదిలి సెక్టార్ ఎర్రయ్యగారిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలన్నారు. ఆటపాటలతో కూడినవిద్యను అందిస్తామని, పిపి1, పిపి2 పుస్తకాలను పిల్లల తల్లిదండ్రులకు చూపించి ఈవిధంగా నాణ్యమైన విద్యను అందిస్తామని, మెనూప్రకారం ప్రతిరోజూ పాలు, గుడ్డు, రుచికరమైన భోజనం అందిస్తామని, వాట్సాప్‌గ్రూప్‌ను క్రియేట్‌చేసి ప్రతిరోజు డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చే పిపి1, పిపి2వీడియోలను తల్లిదండ్రులకుపంపడం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ అంగన్‌వాడిలో పిల్లలకు ఇవే విషయాలను ఆట పాటల ద్వారా అందిస్తామని తెలిపారు. అలాగే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అంగన్‌వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.

# ఉత్తీర్ణత విద్యార్థులకు సువర్ణ అవకాశం

**రొళ్ల జూన్4 (ప్రభాత వార్త):**

ఇటీవల విడుదలైన 10వ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఉన్నత విద్యా పథకం కింద ఆర్డిటి ఆధ్వర్యంలో రొళ్ల, అగలి మండలాల నుంచి 7మంది విద్యార్థులకి స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ద్వారా అవకాశం అందినట్లు ఆర్డిటి ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు తెలిపారు. వీరికి ఈ నెల 10వతేదిన మడకశిరలో రీజినల్ కార్యాలయంలో విద్యార్థులు, తల్లి దండ్రులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవగాహనతో పాటు ఏకోర్సు తీసుకుంటారు, ఏ ప్రాంతంలో చదువుకుంటారో వారి అభిప్రాయం ప్రకారం అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశం ఎడ్యుకేషనల్ డైరెక్టర్, ఇతర సిబ్బంది సమక్షంలో జరుగుతుందని ఆయన వివరించారు. ఈ నెల9 న అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు .టిసితో పాటు అన్ని రకాల కులఆదాయ, అర్హతసర్టిఫికెట్స్‌తో రావాలని కోరారు. ఆ విద్యార్థులకు ఆరు సంవత్సరాలు ఉచితంగా విద్యా అందజేయనున్నట్లు చెప్పారు.

# ఉరవకొండ నూతన తహాశీల్దార్ పి.జి.అరుణ బాధ్యతల స్వీకారం

**- దాదాపు 6 నెలల తరువాత మండలానికి రెగ్యులర్ తహాశీల్దార్**

**ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త**



బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్ పి.జి.అరుణ

ఉరవకొండ మండల తహాశీల్దార్‌గా పి.జి.అరుణ గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం రూరల్ మండల డిప్యూటీ తహాశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమెకు పదోన్నతిపై తహాశీల్దార్‌గా నియమించారు. ఈ క్రమంలోనే సాయంత్రం కార్యాలయానికి చేరుకోగా సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ తహాశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.మహబూబ్‌బాషా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై విజయవాడలోని సీసీఎల్ కార్యాలయంకు బదిలీ కాగా డిప్యూటీ తహాశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. నాలుగు నెలల తరువాత మండలానికి రెగ్యులర్ తహాశీల్దార్ నియామకం జరిగినట్లయింది.



సిబ్బందితో మాట్లాడుతున్న నూతన తహాశీల్దార్ పి.జి.అరుణ

బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన తహాశీల్దార్ పి.జి.అరుణ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

**విడపనకల్లు తహాశీల్దార్‌గా డి.వెంకటరమణమ్మ :** విడపనకల్లు మండల తహాశీల్దార్‌గా డి.వెంకటరమణమ్మ నియమితులయ్యారు. పెద్దవడుగూరు డిప్యూటీ తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమెను పదోన్నతిపై విడపనకల్లు మండలానికి తహాశీల్దార్‌గా నియమించారు. ఇప్పటి వరకు మండలానికి గుంతకల్లు తహాశీల్దార్ రమాదేవి పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# రేపు పెన్నహోబిళంలో రెండు వేల మందికి అన్నదానం

**- అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నందకిషోర్**

**ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలోని చంగలవారి సత్రంలో (బుగ్గకు వెళ్లే దారిలో) ఈనెల 6వ తేదీన శనివారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఫౌండేషన్ అధ్యక్షులు నంద కిషోర్, ప్రధాన కార్యదర్శి గిరిజా కళ్యాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మి నరసింహస్వామి రథోత్సవ నెల పూజ సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు సీతారం, కోశాధికారి కిరణ్, సభ్యులు దమోదర్, సోమశేఖర, విశ్వనాథ్, అచ్చుతరామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షిలో వైకాపా ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం



నిరసన చేపడుతున్న వైకాపా నాయకులు



మ్యానిఫెస్టో కరపత్రాలను దహనం చేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 4 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాన్ని లేపాక్షి మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి సూచనల మేరకు, మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ అధ్యక్షతన స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు వేణురెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేణురెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బేఖాతరు చేస్తూ ప్రజలను వంచిస్తున్నారని, చంద్రబాబునాయుడు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో లేపాక్షి మండల పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఎల్ క్రికెట్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలవ

**డి.హిరెహాళ్ జూన్ 4 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న తెదేపా మండల కన్వీనర్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేరున నిర్వహిస్తున్న ఎన్టీఆర్ ట్రోఫి కేసిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెదేపా మండల కన్వీనర్ పార్టీలు మోహన్ రెడ్డి చెప్పారు. తెదేపా మండల కన్వీనర్ గురువారం మాట్లాడుతూ డి. హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామంలో కాలవ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్న ఫైనల్ కెసిఎల్ క్రికెట్ టోర్నమెంటు ను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కాలవ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని కల్యం, సోమలాపురం జట్ల మధ్య జరిగే ఈ ఫైనల్ మ్యాచ్‌కు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాలవ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన తెదేపా పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

03ATP04.qxd:03ATP04.qxd 05/06/26 11:49 PM Page 1



# అబద్ధపు హామీలతో అధికారం వెన్నుపోటుకు రెండేళ్లు

## వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి

బుక్కరాయసముద్రం జూన్ 4 ప్రభాతవార్త

అబద్ధపు హామీలతో అధికారంచేపట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెండేళ్లు కావస్తుందని వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ సూచన లతో బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెన్నుపోటుకు రెండేళ్ళ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వ నికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు టీడీపి ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను దహనం చేస్తూ తమ నిరసనను వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లడుతూ ఎన్నికల సమయం లో చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను రెండేళ్ల పాలనలో అమలుచే యకుండా మోసం చేశారని గుర్తుచేశారు. అపద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసంచేశారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తి గా విస్మరి ంచిన ప్రభుత్వం ఎన్నికల హామీలను గాలికి వదిలేసిదన్నారు.



వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టు కోలేక వెన్నుపోటు పొడిచార న్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ నాయకులు పూలనారా యణ స్వామి, జడ్పిటీసీ భాస్కర్, మాజీ సర్పంచ్ పార్వతి, శ్రీనివాసురెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు అంజి, చికెన్ నారాయణ స్వామి, వరికూటి కాటమ య్య, నందినేని సత్తి, పూలరంగా, రోటరీపురం నాగ, నిమ్మల భాస్కర్ తదితిరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం హర్షణీయం

## - ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) అమలు ప్రారంభమైన 2004 నవంబర్ 1 లోపు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలై, వివిధ కారణాలతో ఉద్యోగాల భర్తీ ఆలస్యమై, సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తున్న 2004 నవంబర్ 1 నుండి ఉద్యోగాల్లో నియమించబడిన 11 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులకు లబ్ధి చేకూర్చుతూ వారందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని బుధవారం రాష్ట్ర మంత్రి ఎంఈఎఫ్ మండలి తీర్మానం చేయడం పట్ల మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ, వివిధ సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 60 నుండి 62కు పెంచుతూ ఈరోజు కేబినెట్ ఆమోదం తెలుపడం వల్ల 15 వేల మంది ఉద్యోగులకు మేలు జరుగుతున్నదని అన్నారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయాలు తీసుకున్న ందుకు ఆయనకు ధన్య వాదములు తెలియజేస్తున్నాం. ఇందుకు సహకరించిన కూటమి పార్టీలకు కూడా కృతజ్ఞతలు తెలి యజేస్తు న్నాం.



ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

బోధనలో నిమగ్న మైన ఉపాధ్యాయులు ప్రస్తుతం సాధా రణ టెట్‌లో ఉన్న సిలబస్ అం తా చదువుకోవడానికి తగిన సమయం లేనం దువల్ల ఉపాధ్యా యులకు సాధారణ టెట్ కాకుండా ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ని కోరుతున్నాం. తద్వారా ఉపాధ్యాయుల్లో నెలకొన్న టెట్ టెన్షన్‌ను తగ్గించి, వారు బోధనపై దృష్టి పెట్టేందుకు సహకారం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

# మోసపూరిత విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన చేసిన వైసీపీ నాయకులు

నార్పల, జూన్ 4, ప్రభాతవార్త

"చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పూర్తి అయిన సందర్భంగా పార్టీ అధినేత శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజానాథ్ సూచనలతో గురువారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యం, మోసపూరిత విధానాలను వ్యతిరేకిస్తూ గత ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా సంతకాలు చేసి ప్రజలకు పంపిణీ చేసిన అబద్ధపు బాండ్ పేపర్లు, టీడీపీ మేనిఫెస్టో పత్రాలు, మరియు వారి అబద్ధపు పత్రికా ప్రకటనల కాపీలను వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రధాన కూడలిలో పెద్ద ఎత్తున దహనం చేసి తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదని మండిపడ్డారు. నిరుద్యోగులు, మహిళలు, రైతులను అబద్ధపు వాగ్దానాలతో నిలువునా ముంచారని, ప్రజలు ఈ మోసపూరిత పాలనను గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ ఖాదర్ వలి ఖాన్, ఎంపీపీ నాగేశ్వరావు, నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, జయరామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సాకే రామాంజినేయులు, ఎసి సెల్ మండల అధ్యక్షుడు ప్రభుదాస్, సోహైల్, సాయి, మహేష్ నాయక్, వెంకటనారాయణ రెడ్డి, పక్కిరెడ్డి, శంకర్ యా దవ్, కోట్ల బయపరెడ్డి, లింగారెడ్డి, బాలనాగి బయన్న, రాంభూపాల్ రెడ్డి, అమీర్, శ్రీరాములు, చిన్న రామయ్య, రంగారెడ్డి, యుగంధర్, నారాయ ణరెడ్డి, రమేష్ రెడ్డి, కపాడం రాజు, నరసింహులు, తలారి రమణయ్య, రాజారెడ్డి, చికెన్ గోపాల్, జగదీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగరాజు, నరసింహ , ప్రవీణ్ , భాషా, జగ తదితరులు పాల్గొన్నారు.



మోసపూరిత విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన చేసిన వైసీపీ నాయకులు

# పుట్లూరులో "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం

## - టిడిపి మ్యానిఫెస్టో ప్రతులను దహనం చేసిన వైకాపా నాయకులు

పుట్లూరు, జూన్ 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలో గురువారం "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసనలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం అమలు చేయని ఎన్నికల హామీలతో కూడిన టిడిపి మ్యానిఫెస్టో ప్రతులను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్, మెగా డిఎస్సి, రైతులకు ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రైతులు, మహిళలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగ కార్యదర్శి జి.శివారెడ్డి, జిల్లా కార్యదర్శి రమణయాదవ్, నరసింహారెడ్డి, రామాంజులరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, రామకేశవ, ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, బిఎల్‌ఏలు, యువజన, మహిళా, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు

# జిల్లావ్యాప్తంగా మొదలైన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక తరగతుల ఉపాధ్యాయులకు జ్ఞాన ప్రకాష్ ఇయర్ 3 ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం అనంతపురం రాయదుర్గం కళ్యాణదుర్గం ఉరవకొండ గుత్తి తాడిపత్రిలో మొత్తం 7 సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ నిర్వహిస్తోంది. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రాథమిక దశలోని పిల్లల అభ్యసన అభివృద్ధికి తోడ్పడే టువ ంటి విషయాలను జిల్లా రిసోర్స్ పర్సన్‌లు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారు. ఇందులో భాగంగా కొర్రపాడు రీజినల్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రారంభ సమావేశానికి అనంతపూర్ ఇన్చార్జి డిఈఓ శ్రీనివాస్ రావు హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.

**అనంతపురంలో మరో ట్రైనింగ్ సెంటర్ :** ఉపాధ్యాయులకు సౌకర్యంగా ఉండేందుకు వారు కోరుకున్నచోట శిక్షణను ఇవ్వడానికి రాష్ట్ర అధికారుల నిర్ణయం మేరకు అనంతపురంలో రేపటి నుంచి మరొక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సమగ్ర శిక్ష ఏయ ంబు పి.వేణు గోపాల్ తెలియజేశారు. బుక ్కరాయసముద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా ఉన్న విజయభారతి బీఈడీ కాలేజీలో రేపటి నుంచి కొత్తగా మరొక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆన్లైన్ లింక్ ద్వారా అనంతపురం సెంటర్‌ని ఎంచుకున్న వారు మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని తెలియజేశారు.



కార్యక్రమంలో శిక్షణను ఇస్తున్న దృశ్యం

# హామీలు ఎక్కడ...గ్యారెంటీలు ఎక్కడ - వైసిపి నాయకుల నిరసన

యల్లనూరు, జూన్ 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, చేసిన మోసాలను వివరిస్తూ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు యల్లనూరు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గురువారం వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమాన్ని వైసిపి నాయకులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సంబంధించి మ్యానిఫెస్టో పత్రులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు పూర్తి మద్దతు, మహిళలకు ఆర్థిక బరోసా, యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు సంక్షేమం అంటూ హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ వనం రవి, ఎంపిపి గంగాదేవి, మండల కన్వీనర్ శంకర్, వైసిపి నాయకులు తిమ్మూర్తి, మల్లి, చిన్న, మారుతి, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10వేలు జరిమాన

కదిరి, జూన్4 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10వేలు జరిమానా విధిస్తూ గురువారం మెజిస్ట్రేట్ న్యాయ మూర్తి తీర్పు ఇచ్చినట్లు పట్టణ సిఐ బివి.నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కదిరి మండలం మల్లయ్యగారి పల్లికి చెందిన బూదిలి నరసింహారెడ్డి మద్యం సేవించి వాహనం నడుపు తుండగా పోలీసుల వాహన తనిఖీలో పట్టుబడ్డారన్నారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజపరు పర్చగా రూ.10వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు సిఐ తెలిపారు. పట్టణంలో ఎవరైనా తాగి వాహనాలు నడిపినా, తప్పనిసరిగా రూ.10వేలు జరిమానాలు విధిస్తామని, వారి లైసెన్సులు రద్దు చేస్తామని పట్టణ సిఐ హెచ్చరించారు.

# నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

ప్రపంచ పర్యవరణ దినోత్సవం సందర్భంగా 5న మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 44 ప్రభుత్వ పాఠశాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఓ ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్తులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి శ్రామికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మహతి లలిత సంగీత పా'ట'శాలలో గాయకునికి ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

గాన గాంధర్వులు యస్.పి. బాలు జ యంతి సందర్భంగా స్థానిక రెండవ రోడ్డు లో నున్న మహతి లలిత సంగీత పాట శాలలో వారికి ఘనంగా నివాళు లర్పించా రు. వారు పాడిన పాటలు సభ్య గాయనీ గాయకులు పాడి అలరించారు. ఈ కార్యక్రమ ంలో పా'ట' శాల అధినేత, ప్రముఖ గాయకులు కె.వి.మహీధర్, ఆచార్య సుధాకర్ బాబు, సాయి విజ్ఞాన్ స్కూల్ అధినేత యం.పి. శ్రీనివా సులు, జె.వేంకటేశ్వర్లు, నాగరాజు, మాధవి, రమారెడ్డి, విజయలక్ష్మి, ఈశ్వ రయ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.




సన్మా నిస్తున్న దృశ్యం

# పర్యవరణంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ



వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగా బుధవారం జిల్లా విద్యాశాఖ కాలుష్య నియం త్రణ బోర్డు ఆధ్వర్యంలో విద్యార్థు లకు డిస్ట్రిక్ట్ సైన్స్ సెంటర్‌లో పలు అంశాలపై పోటీలు నిర్వ హిం చడం జరిగింది. ఈ పోటీలు పర్యావరణంపై అవగాహన కలిగి దేశ సుస్థిరాబివృద్ధికి దోహదం చేస్తాయి. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డు ఈఈ శశికళ మేడమ్, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ ఎన్.నరసింహారెడ్డి, సైన్స్ క్యురేటర్ బాలమురళి కృష్ణ, ఎన్‌జిసి కోఆర్డినేటర్ ఆనంద భాస్కరరెడ్డి, ఎఈఈ కేదారనాథ్, అనలిస్ట్ గ్రేడ్-2 లు బి.హరిని, ఎన్.మహేశ్ పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం డిస్ట్రిక్ట్ సైన్స్ సెంటర్‌లో 10ఎఎంకు జరు గుతుంది. విజేతలకు డీఈఓ శ్రీనివాసరావు, ఎపిసి శైలజ మేడం కృతజ్ఞతలు తెలియచేశారు

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

## - తహాశీల్దారు శేషారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తహాశీల్దారు శేషారెడ్డి

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

రీ సర్వే జరిగిన గ్రామాలలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ వీక్స్ కార్యక్రమ ంనిర్వహిస్తున్నట్లు తహాశీల్దారు శేషారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, రీ సర్వే డిపి నారాయణస్వామి, విఆర్ఓ, గ్రామ సర్వేయర్ రాజు, రైతులు, భూ యజమానులు పాల్గొన్నారు.

# వైకాపా పాలన అంతమైన రోజు

## - తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దేగల కృష్ణ మూర్తి

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్ సిపి పాలనకు, అవినీతి ముగిసిన రోజని టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహాఖ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గత వైకాపా పాలనలో ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించ లేదని, మద్యం, గంజాయి ఏరులై పారించారని, పోలవరం ఆపి రాజధాని లేకుండా చేసి పరిశ్రమలను తరిమేసిన విధ్వంసక పాలనకు చరమగీతం పాడిన రోజు అన్నారు. ఈ రోజు కేవలం పార్టీ ఓటమి కాదు, అవినీతికి, అరాచకానికి ఆంధ్రప్రజలు ఇచ్చిన తీర్పు అన్నారు.



దేగల కృష్ణమూర్తి

# మధ్యాహ్నా భోజనం ఏజెన్సీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

యల్లనూరు, జూన్ 4 ప్రభాతవార్త

డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజన పథకం అమలులో భాగంగా గురువారం యల్లనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నా భోజనం ఏజెన్సీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెనూ నిర్వహణ, ఆహార పదార్థాల నాణ్యత, పరిశు భ్రత ప్రమాణాలు, తాజా ఆహార వినియోగం, విద్యార్థులకు అందించాల్సిన పోషక విలువలు వంటి అంశాలపై వంట ఏజెన్సీలకు సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో మధ్యాహ్నా భోజన పథకం ప్రాధాన్యతను వివరించి, నాణ్యమైన ఆహారం అందించేందుకు పాటించాల్సిన విధివిధానాలను తెలియజేశారు. అనంతరం వంట ఏజెన్సీల మధ్య వంటల పోటీలు నిర్వహించగా, వారు వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఏజెన్సీలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, మధ్యాహ్నా భోజనం ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఏజెన్సీలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

# చెర్లోపల్లిలో జలధార-జలహారతి పనుల పరిశీలన

పుట్లూరు, జూన్ 4 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జలధార-జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న చెక్‌డ్యామ్ పూడికతీత పనులను ఎంపిడిఒ అలివేలమ్మ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతి, నాణ్యత, ఉపాధి హామీ కూలీల హాజరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. చెక్‌డ్యాంల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెరిగి భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో పాటు రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి దోహదపడే ఇటువంటి పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులు ఎంపిడిఒ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ తులసీప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ పి.బి. రామాంజనేయులు, క్షేత్ర సహాయకుడు హరినాథ్, ఉపాధి హామీ కూలీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ అలివేలమ్మ

# డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

యాడికి, జూన్ 4 ప్రభాతవార్త

డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజనం పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని మధ్యాహ్నా భోజనం పథకం కార్మికులు సిఐటియు నాయకులతో కలిసి గురువారం యాడికి మండల విద్యాధికారి-2 సీతారామాంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉమాగౌడ్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజన పథకాన్ని "స్మార్ట్ కిచెన్" పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రభుత్వ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లోనే వంట చేసి విద్యార్థులకు వేడి భోజనం అందించడం ద్వారా నాణ్యమైన, పోషకాహారం అందుతుందని, స్మార్ట్ కిచెన్ విధానం వల్ల ఆహార నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. నిత్యావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో మెనూ ఛార్జీలను పెంచకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జీలను 20 రూపాయలు పెంచాలని, మధ్యాహ్నా భోజన కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని కోరారు. అలాగే 2019 నుండి కార్మికుల వేతనాల్లో ఎలాంటి పెంపు జరగలేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీలోగా బిల్లులు, వేతనాలు చెల్లించాలని, వంటగదులు, మంచినీటి సౌకర్యాలు, నిల్వ గదులు మరియు ఇతర కనీస మైలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యాడికి మండల కార్యదర్శి మహాలక్ష్మి, సిఐటియు గౌరవ అధ్యక్షులు షేక్ బషీర్‌అహమ్మద్, సిఐటియు నాయకులు రాఘవ, శ్రీనివాసులు, మధ్యాహ్నా భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.




ఎంఇఒకు వినతిపత్రం అందచేస్తున్న కార్మికులు, నాయకులు

# తహాశీల్దారుగా సూర్య ప్రతాప్ పదోన్నతి

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహాశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దారు (రెవెన్యూ)గా విధులు నిర్వహిస్తున్న సూర్య ప్రతాప్.. గురువారం పదోన్నతిలో భాగంగా రాయదుర్గం తహాశీల్దారుగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శింగనమల తహాశీల్దారు కార్యాలయం అధికారులు, సిబ్బంది, తహాశీల్దారు సూర్య ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



సూర్య ప్రతాప్ ఫైల్‌ఫోటో

# వైసిపి పాలన విముక్తికి రెండేళ్లు..

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

వైసిపి పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించి నేటికి రెండేళ్లు పూర్తి అయిందని మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్ పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 2024 జూన్ 4వ తేదిన ఆంధ్ర ప్రదేశ్ ఓటర్లు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఐదేళ్ల వైకాపా పాలనకు అంతం చేసిన రోజు అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు మాని అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

# రీసర్వేలో ఎటువంటి తేడాలు రాకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలి - తహాశీల్దార్ పి.ఉషారాణి



పెద్దవడుగూరు, జూన్ 4 ప్రభాతవార్త

రీసర్వేలో ఎటువంటి తేడాలు రాకుండా గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే సహాయకులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తహాశీల్దార్ పి.ఉషారాణి ఆదేశించారు. గురువారం మండలంలోని క్రిష్టపాడు రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను తహాశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ రీసర్వే పనుల పట్ల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రీసర్వేలో ఎటువంటి పొరపాట్లు, తేడాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలి పారు. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా పనులను పారద ర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**CHANGE OF NAME**

I SHAMEER (old name) S/O YAKOOB SAB, Residency. D.No:26-4-3403, MELAPURAM, HINDUPUR, Sri Sathya Sai District, A.P,. Changing MY NAME From **SHAMEER** (old name) To **KADAGATHUR YAKOOB SHAMEER AHMED** (new name) Hence forth I am being called as **KADAGATHUR YAKOOB SHAMEER AHMED** (NEW NAME) FOR ALL PURPOSES

**CHANGE OF SURNAME**

I, Syed Mohammed Mazharuddin S/o. Shaik Meeran Mohiddin, Residing at H.No 6/290-4A1, Vidhyanagar, Road No. 2, Porters Lane, Guntakal Town, Anantapur Dist. A.P 515 801. I have changed my surname from SYED MOHAMMED MAZHARUDDIN (old name) to **SHAIK MOHAMMED MAZHARUDDIN** (new name) hence forth my name will be called as **SHAIK MOHAMMED MAZHARUDDIN** for all purposes

04ATP04.qxd:04ATP04.qxd 05/06/26 11:22 PM Page 1



# పట్టణ అభివృద్ధికి రూ 2.5 కోట్ల మంజూరు : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం జూన్ 4 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం తాజాగా రూ.2.50 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు గత రెండేళ్లలో వివిధ పద్దుల కింద ఇప్పటికే సుమారు రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు గురువారం ఒక ప్రకటనలో ఆయన వివరించారు. ఆర్థిక ఇబ్బందులు రాష్ట్రాన్ని వెంటాడుతున్నప్పటికీ రాయదుర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో నిధులు విడుదల చేస్తుండటం శుభ పరిణామమన్నారు. గడచిన రెండేళ్లలో ఇప్పటి వరకు సుమారు రూ.13 కోట్లు మంజూరయ్యాయన్నారు. పట్టణంలో రోడ్లు, మురికి కాలువలు, పారిశుద్ధ ఇతరత్రా పనులకు వీటిని వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. కష్ట కాలంలో నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణలకు ఎమ్మెల్యే కాలవ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆగిపోయిన గృహాల నిర్మాణం పూర్తికి సెప్టెంబర్ వరకే గడువు

## - జిల్లా వ్యాప్తంగా వివిధ స్థాయిల్లో ఆగిపోయిన గృహాలు 27,579 - ఆవాస్ ప్లస్ సర్వే పూర్తిచేసి 66,936 గృహాల మంజూరు ప్రతిపాదనలు - విలేఖరులతో గృహనిర్మాణశాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.శైలజ

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో ప్రారంభమై వివిధ స్టేజీల్లో ఆగిపోయిన జిల్లాలోని 22,579 గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వం లబ్దిదారులకు సెప్టెంబర్ నెలాఖరు వరకు మాత్రమే గడువు విధించిందని లబ్దిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని గృహనిర్మాణశాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.శైలజ కోరారు. ఈ విషయమై పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉరవకొండ నియోజక వర్గంలోని ఐదు మండలాలకు చెందిన గృహనిర్మాణశాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో పీడీ మాట్లాడారు. రాష్ట్ర వాప్తంగా వివిధ స్టేజీల్లో ఆగిపోయిన 2.5 లక్షల గృహాల నిర్మాణాల పూర్తికు గత ఏడా ది ఆగస్టులో రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు గడువు విధించారన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి గత ప్రభుత్వంలో 9,986 గృహాలు మంజూ రుకాగా 6,199 గృహాలు పూర్తికాగా 3787 నిర్మాణాలు, బీఎల్, ఎల్ఎల్, ఆర్ఎల్, ఆర్సీ స్థానల్లో ఆగిపోయాయన్నారు. గృహ నిర్మాణాలు 2.0 కింద మున్సిపాలిటీల్లో ప్రభుత్వం కొత్తగా 2,777 గృహాలు మంజూరు చేసింద న్నారు. కేంద్ర ప్రభుత్వ ఆవాస్ ప్లస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 66, 936 మందికి సంబంధించిన దరఖాస్తులపై సర్వే పూర్తి చేసి గృహాల మంజూరుకై ప్రతిపా దనలు పంపడం జరిగిందన్నారు. తమకు ఇళ్లు కావాలని 42,323 మంది దరఖాస్తు చేసుకోగా 22,161 మంది ఇంటి స్థలం, ఇళ్లు రెండూ కావాలని దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం గృహాలు మంజూరు చేసిన వెంటనే నిర్మాణాలు చేపడు తామన్నారు. ఆగిపోయిన గృహాల నిర్మాణాల ను పూర్తి చేసుకో వడానికి ప్రభుత్వం కల్పిం చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని పీడీ ఎం.శైలజ సూచించారు. ఈ సమావేశంలో ఉరవకొండ డీఈఈ రామమూర్తి, ఏఈఈ అశ్వర్థనారాయణ సిబ్బంది ఉన్నారు.



గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.శైలజ

# రహదారి పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

## - చిన్న పిల్లలతో సరదాగా గడిపిన మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పాతకోట ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. గాంధీకట్ట వద్ద నుంచి నంద్యాల రోడ్డు వరకు దాదాపు 2 కోట్ల రూపాయలు జె.సి ప్రభాకర్‌రెడ్డి సొంత నిధులతో రహదారిని ఏర్పాటు చేస్తున్నారు. రహదారి ఏర్పాటు చేయడం వల్ల గాంధీకట్ట నుంచి నంద్యాల రోడ్డుకు సులువుగా వెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా రహదారి పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించారు. రోడ్డు పనులు పరిశీలించే సమయంలో అక్కడ ఉన్న చిన్నారులతో ఆయన సరదాగా మమేకమయ్యారు. పిల్లలు ఆడుకుంటున్న బొంగరాన్ని జె.సి ప్రభాకర్‌రెడ్డి తీసుకుని చిన్న పిల్లాడిలా ఉత్సాహంగా బొంగరం తిప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన సరదా స్వభావాన్ని చూసిన చిన్నారులు ఆనందం వ్యక్తం చేయగా, స్థానికులు కూడా చిరునవ్వులు చిందించారు. అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేసిన జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని తెలిపారు.



బొంగరం తిప్పుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్ఆర్‌సిపి నిరసన




పోస్టర్లు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న వైసిపి నేతలు



ఎన్నికల హామీల పత్రాలను తగలబెడుతున్న దృశ్యం

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్ఆర్‌సి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ని యోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి శైలజానాథ్ సూచన లతో గురువారం చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్స రాలు పూర్తి అయినందున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వ హిం చారు. ఈ సందర్భంగా గతంలో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన అపద్దపు బాండ్లు పట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో టిడిపి మేనిఫె స్టోలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు సంతకాలు చేసి ప్రజల కు ఇచ్చిన అపద్దపు బాండ్లు పత్రికా ప్రకటన కాపీలను వైఎస్ఆర్ సర్కిల్‌లో దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఆలమూరు పరంధామరెడ్డి, మాజీ సమన్వయ కర్త ఎం. వీరాంజినేయులు, చాగంటి గురుమూర్తి రెడ్డి, శెట్టి పల్లి నరసింహారెడ్డి, ఎస్.వి.నారాయణ, నిదనవాడ అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్‌వి.నారాయణరెడ్డి, మధు మోహన్‌రెడ్డి, ఉల్లికల్లు వెంకట నారాయణ, కల్లుమడి కొండయ్య, బెస్త గోపా ల్, డా.శివశంకర్‌రెడ్డి, బండి శ్రీనివాసులు, జెల్లి గోపి యాదవ్, బెస్త వెంకట నారాయణ, కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, లోలూరు నల్లపరెడ్డి, నాగార్జున రాయల్, ధనుంజయ, కుమార్, బోయ మునింద్ర, బాషా, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

## పాపంపేటలో వైసీపీ నిరసన కార్యక్రమం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కూటమి ప్రభుత్వ మేని పోస్టును తగలబెడుతున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జూన్ 04 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో గురువారం చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరు తో నిరసన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ లు, మం డల కన్వీనర్లు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు నిర్వహిం చా రు. పాపంపేట నుంచి విద్యారణ్యనగర్ వరకు ర్యాలీ చేపట్టి, మార్గమధ్యంలో చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యారణ్యనగర్‌లో ఇటీవల కూల్చివేసిన ఇళ్ల స్థలాల వద్దకు చేరుకుని నిరసనవ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని ఆరోపిస్తూ టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను దహనం చేశారు. ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని కూడా ప్రజలే రాజకీయంగా గద్దె దించేందుకు సిద్ధం గా ఉన్నారని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గత రెండేళ్లుగా చంద్ర బాబు ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని, అభివృద్ధి పేరుతో అమరావతికే ప్రాధాన్యం ఇస్తూ మిగిలిన 13 జిల్లాలను నిర్లక్ష్యం చేస్తోం దన్నారు. అమ రావతి ప్రాంతంలో భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ ఇతర ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అమలైన సున్నా వడ్డీ, చేయూత వంటి సంక్షేమ పథకా లు ప్రస్తుతం నిలిచిపోయాయని పేర్కొన్నారు. రైతులకు గతంలో అందిన రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా వంటి ప్రయోజనాలు ఇప్పుడు అందడం లేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, లేకపోతే నెలకు రూ.3 వేల నిరు ద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శిం చారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి భారీ స్థాయిలో అవినీతి, దోపిడీకిపాల్పడు తున్న ప్రభుత్వం ఇదేన నిఆ రోపిం చారు. తెలుగుదేశం పార్టీ ప్రజాసేవా పార్టీ కాదని, తెలుగు దోపిడీ పార్టీగా మారిందని తీవ్ర విమర్శలు చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రజలకు అన్యాయం జరుగుతోందని, పాపంపేటలో ఎమ్మెల్యే పరిటాల సునీత 14 ఇళ్లను అక్రమంగాకూ ల్చివేయించారని ఆరోపి ంచారు .పాపంపేట లో వేలా దిఇళ్లస్థలా లనుఆక్రమిం చుకునేందుకు అక్రమ రిజిస్ట్రేషన్లు చేయిం చారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఇదే కార్యక్రమాన్ని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి ఆత్మకూరు మండలాల్లో కూడా జరిగింది. పార్టీ శ్రేణులు పెద్దఎ త్తునిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, మాజీ సర్పంచు లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పై అసత్య ప్రచారం తగదు

## వైకాపా నేతల పై ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం జూన్ 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ సంక్షేమపథకాలు అభివృద్ధి కార్యక్రమాల పై వైకాపా నాయకలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని సింగిల్ విండో అధ్యక్షుడు కేశన్న, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, టిడిపి అధికార ప్రతినిధి ఓబులపతి, మాజీ సర్పంచ్ చెదుళ్ళ నారాయణస్వామి తీవ్రంగా ఖండించారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్ల డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత రాష్ట్రంలో ప్రతి గడపకు ఏదోఒకటి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పించన్లు, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు తోపాటి మత్స్యకారులకు, చేనేతలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తు ంటే ఇవన్నీ వైకాపా నాయకులకు కనపడవా వెన్నుపోటు అనే పదంకు అర్థం తెలుసా, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కూటమి ప్రభుత్వం పై బురదజల్లుతు న్నారు. ఇలాంటి తరుణంలో వైకాపా నాయ కులు అసత్యాలు ప్రచారం చేసి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తు న్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ప్రతి ఒక్కరికి కనిపిస్తుంది. అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టలేరు. వైకాపా నాయకులు నిజాలు మాట్లాడా లని సూసించారు.



సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

# ఎల్-నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు పెల్లెటైజ్డ్

## - పిడిఎంఎస్ ఉత్తమ ప్రత్యామ్నాయం జిల్లా కలెక్టర్

బుక్కరాయసముద్రం జూన్ 4 ప్రభాతవార్త

వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడుతున్న ఎల్-నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం పరిమితి నీటి లభ్యత ఉన్న రైతులకు పెల్లెటైజ్డ్ పిడిఎంఎస్ విదానం ఎంతో ఉపయోగ కరంగా ఉంగుందని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ పేర్కొన్నారు. ఈ విదానంద్వారా తక్కువ నీటితో ఆరుతడి పంటలను విజయవంతంగా సాగుచేసుకోవచ్చునని అలాగే పొలాల్లో ఏడాది పొడవునా జీవ వైవిధ్యాన్ని పెంపొందిచ్చుకోవచ్చని పేర్కొన్నారు. పండ్లతోటలు కలిగిన రైతులు ప్రకృతి వ్యవసాయ పద్దతుల్లో పెల్లెటైజ్డ్ విత్తన గుళికలను వినియోగించి కూరగాయలు ఆకుకూరలు పండ్ల పంటలను సాగుచేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని సూసించారు. గురువారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని బొమ్మలాటపల్లి గ్రామాన్ని సిటిఐఒ, డిపిఎం వి.లక్ష్మినాయక్ ఆధ్వర్యంలో పైల్లెటైజ్డ్ పిడిఎంఎస్ విధానం అమలును జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా వ్యవసాయాధికారి సాలురెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగ రైతు నాగప్పకు చెందిన ఒక ఎకరంలో అమలు చేస్తున్న పెల్లెటైజ్డ్ పిడిఎంఎస్ విత్తన గుళికల విత్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీనివాసులు రెడ్డి కి చెందిన 2.5 ఎకరాల పొలంలో కూడ పిడిఎంఎస్ విత్తనాల విత్తన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పంటలైన ఆముదం, అనుములు, కందులు, సజ్జలు, అలసందలు, గోరుచిక్కుడు, విత్తగా వాటితోపాటు 25 రకాల జీవ వైవిద్య విత్తనాలను కూడ వనియోగించారు. బీజామృతంతో శుద్ధిచేసిన విత్తనాలను బంకమట్టి బూడిదతో గుళికలుగా తయారు చేసి ఘన జీవామృతంతో కలిపి పొలంలో విత్తడం జరిగింది. ఈ సందర్బంగా పిడిఎంఎస్ విధానం వల్లనే ఆరోగ్యం మెరుగుపడటం, తేమ సంరక్షణ, పశుగ్రాస లభ్యత పెరగడం పంటల వైవిధ్యం పెరగడం సాగు ఖర్చులు తగ్గడం వంటి ప్రయోజనాలను రైతులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌పిఎం డా,, నవీన్, డా,, నరేంద్ర పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ వెంకట్, మండల వ్యవసాయదికారి శ్యామ్‌సుందర్ రెడ్డి, రైతుసేవాకేంద్రం సిబ్బంది. ఏపిసిఎనఎఫ్ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.



విత్తనాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించండి

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు ఎపిడబ్ల్యూజెఎఫ్ విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

జిల్లాలో అక్రిడిటేషన్ జర్నలిస్టుల పిల్లలందరికీ కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉచితంగా విద్య అందించేలా చూడాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, ఇతర నాయకులు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిశారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జర్నలిస్టులకు సంబంధించిన కొన్ని అంశాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతపురం జిల్లాలో 700 మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులున్నారని.. వీరిలో అత్యధిక మందికి వేతనాలు కూడా సరిగా అందని పరిస్థితులున్నాయన్నారు. వారికి సాధారణ జీవనం గడవటమే కష్టతరంగా ఉంటోందని.. కుటుంబపరమైన ఖర్చుల్లో ప్రధానమై నవి పిల్లల కు విద్యా, కుటుంబ ఆరోగ్యం కోసం అయ్యే వైద్యం ఖర్చులు అధికంగా ఉంటున్నాయన్నారు.

ఈ సందర్భంగా ఎపియుడబ్లూ ్యజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ.. ప్రస్తుతం జర్నలిస్టుల్లో 90 మంది ఆర్థికంగా జీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమాజ ంపై బాధ్యతతో.. ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులకు వచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోక పిల్లల కు మంచి చదువులు అందిం చలేక పోతున్నారన్నారు. అందుకే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా చొరవ తీసుకో వాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమి యంకు సంబంధించి కూడా ఉచితంగా అందించే ప్రయ త్నం జరుగుతుందన్నారు. ఈ రెండు అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని మరోసారి వీటిపై సమావేశమై జర్నలిస్టు కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్, వారి పిల్లలకు ఉచిత విద్య అమలైన ఏపీడబ్ల్యూజేఎఫ్ చొరవ తీసుకుంటుందని రామాంజనేయులు తెలిపారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు - ఏడిఏ సనావుల్లా

కదిరి, జూన్ 4 ప్రభాతవార్త

ఎరువులు, పురుగుల మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని కదిరి వ్యవసాయ శాఖ ఏడిఏ సనావుల్లా హెచ్చరించారు. గురు వారం స్థానిక ఏడిఏ కార్యాలయంలో ఎరువులు, విత్తనాలు, పురుగుల మం దుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లా డుతూ.. ఏపిఏఐఎంఎస్ 2.0 యాప్‌ను డీలర్లు తమ మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకుని రైతులకు విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులన్నింటినీ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి రైతుకి ఎరువులు విక్రయించిన అనంతరమే బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, బిల్‌బుక్స్, రిజిస్ట్రర్లను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఎరువుల దుకాణాల్లో ప్రతిరోజు స్టాక్ లభ్యత వివరాలను నోటీసు బోర్డుపై ప్రదర్శించి షాపులలో లైసెన్స్‌లను స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. రైతుల అవసరానికి మించి ఎరువులు వినియోగించకుండా అవగాహన కల్పించాలని డీలర్లకు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**రాయితీ వేరుశనగ విత్తనాల కోసం వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోండి :** ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం 40 శాతం రాయితీతో అందజేయనున్న వేరుశనగ విత్తనాల కోసం రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసు కోవాలని ఏడిఏ సనావుల్లా, మం డల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ గురువారం పేర్కొన్నా రు. ఆ కార్యాలయంలో విలేకర్లతో మా ట్లాడు తూ.. కదిరి డివిజన్ వ్యాప్తంగా 26వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు ప్రభుత్వం కేటాయించి ందని, కె-6, కె-18 ,12, టిసిజిఎస్ -1694 రకాల విత్తనాలు కేటాయించా రన్నారు. అలాగే కొత్త విత్తనాలు కూడా వచ్చాయని తెలిపారు. ఒక్కో విత్తన బస్తా ధర రూ. 3060 కాగా రైతు వాటాగా కేవలం రూ.1836 మాత్రమే చెల్లించాల్సి ఉంటుం దన్నారు. ప్రతి రైతుకు గరిష్టంగా మూడు బస్తాల వరకు విత్తన కాయలు పంపిణీ చేస్తున్నా మన్నారు. విత్తన కాయలు అవసరం ఉన్న రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వారు కోరారు. సమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ ఏడి సనావుల్లా

# రెండేళ్లలో రూ.180 కోట్లతో అభివృద్ధి చేశాం - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైమ్ జూన్ 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని శారద నగర్‌లో ధ్యాన, యోగ కేంద్రానికి భూమి పూజ చేశారు. శారద నగర్ లోని రెండవ క్రాస్ లో రూ. 50 లక్షలతో ఈ ధ్యాన కేంద్రాన్ని నిర్మించ తలపెట్టారు. ఈ ధ్యాన కేంద్ర నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఆర్డిటి నిర్వాహకులు మాంఛో ఫెర్రర్, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిందని అందుకు గుర్తుగా ఈ ధ్యాన యోగా కేంద్ర నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. శారద నగర్ లో ఈ ధ్యాన యోగా కేంద్రం ప్రారంభించాలని చాలా రోజుల నుంచి విజ్ఞప్తి చేస్తున్నారని.. అయితే గత ప్రభుత్వం దీనిని పక్కన పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఇందుకోసం నిధులు తీసుకొచ్చి నిర్మాణం ప్రారంభించామన్నారు. ఆర్డిటి సంస్థ జిల్లాలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తుగా అలాగే శారద నగర్ ప్రాంతంలోనే, ఆర్డిటి కార్యాలయం ఉన్న నేపథ్యంలో ఈ ధ్యాన యోగా కేంద్రానికి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పేరును పెడుతున్నట్లుగా చెప్పారు. జిల్లాలో ప్రభుత్వంతో సమానంగా అన్ని వర్గాలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్న గొప్ప సంస్థ ఆర్డిటి అని అన్నారు. రెండేళ్లలోనే నగరంలో 180 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. నగరం లో రోడ్లు, డ్రైనేజీలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ అధికారులో చంద్రశేఖర్, షాకీర్, టిడిపి నాయకులు సీనియర్ జయరాం నాయుడు, బుగ్గయ్య చౌదరి, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, మాజీ కార్పొరేటర్ హరిత, మాజీ సర్పంచ్ ఉదయ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు